సాక్షి తిరుపతి

ఆదివారం। 12। మార్చి। 2023



తిరుపతి బులియన్

బంగారం :	
24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.58,430
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,219
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.64,700
రిటైల్ వెండి గ్రాము	రూ.66.70



	గరిష్టం	కనిష్టం
తిరుపతి	34	19
తిరుమల	31	16
చిత్తూరు	34	19
గూడూరు	34	21
నగరి	36	21



గరుడోత్సవం

రాపూరులోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి శనివారం చందనాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. - రాపూరు

- ఆసక్తిరేపుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు
- మొదటి ప్రాధాన్యత ఓటుపై వైఎస్సార్‌సీపీ ధీమా
- ప్రచారంలో పత్తాలేని టీడీపీ
- రెండవ ప్రాధాన్యత కోసం 'లెఫ్ట్'తో కుమ్మక్కు
- ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
- రేపే ఓటింగ్

ప్రగతికి మొదటి ప్రాధాన్యం

గెలుపే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ దూసుకుపోతోంది. ఎన్నికలు ఏవైనా.. అభ్యర్థులు ఎవరైనా విజయ ఢంకా మోగిస్తోంది. ఈకోవలోనే గత నాలుగేళ్లుగా ప్రతి ఎన్నికల్లోనూ క్లీన్‌స్వీప్ దిశగా పయనించింది. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అదే రేంజ్‌లో ప్రచారాన్ని ముగించింది. ఇచ్చిన హామీలు అమలు చేశామని, అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా అమలు చేస్తున్నామని, 'పెద్ద'మనసుతో తమ పార్టీ అభ్యర్థులకు 'మొదటి ప్రాధాన్యత' ఇచ్చి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తోంది. ఇదిలావుండగా.. టీడీపీ దొంగనాటకాలాడుతూ ఓటర్లనే కాదు ఆ పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులను కూడా గందరగోళంలోకి నెట్టేస్తోంది. తమను నమ్మి చేతులు కలిపిన లెఫ్ట్ పార్టీని అగాథంలో ముంచేసేందుకు సిద్ధమైంది.



సాక్షి, తిరుపతి/చిత్తూరు కలెక్టరేట్: ఎమ్మెల్సీ నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రచారానికి టీడీపీ నేతలు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. వరుస ఓటములతో డీలాపడిన ఆ పార్టీ నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని లైట్ తీసుకున్నారు. అమరావతి నుంచి వచ్చిన ఆ పార్టీ పెద్దలను వెంటబెట్టుకుని ఒకటికి రెండు సార్లు ప్రచారానికి వెళ్లినా ఓటర్ల నుంచి స్పందన లేకపోవడంతో తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఈ నేపథ్యంలోనే ప్రెస్‌మీట్లకే పరిమితమవుతూ వైఎస్సార్‌సీపీని టార్గెట్ చేసి చిందులేయడం మొదలు పెట్టారు. ఇదిచాలదన్నట్టు పార్టీ అధినేత చంద్రబాబు సూచనలతో దొంగ ఓట్ల డ్రామాను తెరపైకి తెచ్చి నాటకాన్ని రక్తికట్టించాలని భావించారు. దీన్నే ప్రధాన ప్రచార అస్త్రంగా మలుచుకుని ఎల్లో మీడియా ద్వారా విషప్రచారానికి తెరలేపారు. అది కూడా ఆశించిన ఫలితం ఇవ్వకపోవడంతో చివరకు లెఫ్ట్ పార్టీతో చేతులు కలిపి రెండో ప్రాధాన్య ఓటు వేయాలంటూ ఓటర్ల చుట్టూ ప్రదక్షిణ చేయడం ప్రారంభించారు. ఒకవేళ వామపక్ష అభ్యర్థి గెలిస్తే దాన్ని తమ ఖాతాలో వేసుకోవచ్చని భావించి ఆ పార్టీతో చేతులు కలిపినట్టు తెలుస్తోంది.

డబుల్..ట్రబుల్

ఒక వైపు లెఫ్ట్ పార్టీ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని చెబుతూనే.. మరో వైపు వామపక్ష పార్టీ అభ్యర్థులపై టీడీపీ నేతలు వ్యతిరేక ప్రచారం నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ అభ్యర్థికి వేసి మిగిలిన రెండో ప్రాధాన్యత ఓటు మీ ఇష్టమొచ్చిన వారికి వేయండని ఓటర్లకు సూచిస్తుండడం కొసమెరుపు. దీనిపై తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ సైతం అధిష్టానంపై గుర్రున ఉన్నట్టు ఆ పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు.

మెజారిటీపై వైఎస్సార్‌సీపీ ధీమా

ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోయారు. పార్టీ పిలుపుమేరకు పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అనుబంధ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. విద్యాభివృద్ధికి, నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మేలును ఓటర్లకు వివరించారు. పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి బ్యాలెట్ పేపర్‌లో రెండో నంబర్‌కు ఎదురుగా 1 సంఖ్య రాసి, టీచర్ అభ్యర్థి చంద్రశేఖర్‌రెడ్డి బ్యాలెట్ పేపర్‌లో మూడుకు ఎదురుగా 1 సంఖ్య వేసి గెలిపించాలని సూచించారు.



ముగిసిన ప్రచార పర్వం

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రంతో ముగిసింది. సోమవారం జరుగబోవు ఎన్నికలకు ఆయా పార్టీ శ్రేణులు సమాయత్తం అవుతుంటే.. మరో వైపు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చకచకా పూర్తిచేసింది. 13వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు.

విద్యాసంస్థలకు సెలవు



తిరుపతి అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన పోలింగ్ కేంద్రాల పరిధిలోని పాఠశాలలకు సెలవు ప్రకటించినట్టు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి సోమవారం సాయంత్రం 4 గంటల వరకు రెండు రోజుల పాటు జిల్లాలో మద్యం దుకాణాలను మూసేయాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 138 పోలింగ్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలను మూత వేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. నిబంధనలు పాటించనివారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ (SAMB-II) బ్రాంచ్, హైదరాబాద్

అధీకృత అధికారి వివరాలు	బ్రాంచ్ చిరునామా
పేరు: శ్రీ B.కృష్ణ మోహన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఇ-మెయిల్ Id: sbi.18359@sbi.co.in మొబైల్ నం. 8919574215	1వ అంతస్తు, D.No.3-4-1013/A, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్ ఇ-మెయిల్ Id: sbi.18359@sbi.co.in

స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద

దిగువ వారికి: సుదాలగుంట ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు దీని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుదాలగుంట కృష్ణ కళ్యాణ్ కుమార్, **కార్యాలయ చిరునామా:** హోటల్ మయూర, డోర్ నం.209, T.P. ఏరియా, బస్టాండ్ ఎదురుగా, తిరుపతి -517501, చిత్తూరు జిల్లా, **బిజినెస్ చిరునామా:** సర్వే నం. 300 & 301, కట్టమంచి, CK పల్లి, చిత్తూరు, చిత్తూరు జిల్లా. **సుదాలగుంట జయరామ్ చౌదరి,** ఇంటి నం.20 G, డోర్ నం. 19-3-20/G1 కాకతీయ నగర్, తిరుపతి -517501, చిత్తూరు జిల్లా, **సుదాలగుంట కృష్ణ కళ్యాణ్‌కుమార్,** H.No.20G, డోర్ నం. 19-3-20/G1, కాకతీయనగర్, తిరుపతి -517501, చిత్తూరు జిల్లా, సుదాలగుంట ప్రమీల, ఇం.నం.20G, డోర్ నం.19-3-20/G1, కాకతీయనగర్, తిరుపతి -517501, చిత్తూరు జిల్లా.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన దిగువ ఇందులో వివరించిన స్థిరాస్తి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడినది, అది సుదాలగుంట ఫ్లోర్ మిల్స్ లిమిటెడ్ మరియు దీని గ్యారంటార్లు: శ్రీ సుదాలగుంట జయరామ్ చౌదరి, శ్రీ సుదాలగుంట కృష్ణ కళ్యాణ్ మరియు శ్రీమతి సుదాలగుంట ప్రమీల గారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి **రూ.7,38,76,329.00 (ఏడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల డెబ్బైఆరు వేల మూడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)** + 08-03-2023 నుండి వడ్డీ మరియు దానిపై ఖర్చులు రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **15-04-2023**న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

అస్తుల షెడ్యూలు

ఆస్తి నం.1:- దిగువ తెలిపిన **షెడ్యూలు ఎ మరియు బి అస్తుల** ప్రకారం ఎ.2.72 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో ఉన్న ఫ్యాక్టరీ భూమి మరియు భవనం:

షెడ్యూలు ఎ:- చిత్తూరు, సీకేపల్లి రోడ్డు, నం.76 కట్టమంచి గ్రామంలోని సర్వే నం.300 మరియు 301 వద్దగల ఎ 2.58 సెంట్ల విస్తీర్ణం గల భూమి మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఆర్. లోకనాథ రెడ్డి వద్ద ఉన్న సైట్, **దక్షిణం:** కట్టమంచి తిరువాలం రోడ్డు, **తూర్పు:** బండిబాట (కార్ట్ ట్రాక్), **పశ్చిమం:** కట్టమంచి మున్సిపల్ ఉన్నత పాఠశాల కోసం ఆర్. లోకనాథ రెడ్డి వదిలేసిన సైట్.

గమనిక: డాక్యుమెంట్ నం.831/1981 ప్రకారం ఎ.3-00 సెంట్ల విస్తీర్ణం కొనుగోలు చేసినప్పటికీ, రిజిస్టర్డ్ ఎక్స్ఛేంజ్ డీడ్ డాక్యుమెంట్ నం.6339/2002 దృష్ట్యా ప్రస్తుత 'ఎ' షెడ్యూలు ఆస్తి ఎ.2.58 సెంట్లు మాత్రమే.

షెడ్యూలు బి:- 1వ బిట్టు: చిత్తూరు, సీకేపల్లి రోడ్డు, నం.76 కట్టమంచి గ్రామంలోని సర్వే నం.300లోని ఎ.0-06 17/20 సెంట్లు (లేదా) 0.0277 హెక్టార్ల విస్తీర్ణం గల భూమి మరియు సర్వే నం.301 లోని ఎ.0-06 1/10 సెంట్ల విస్తీర్ణం గల భూమి, మొత్తం ఎ.0-12 19/20 సెంట్ల విస్తీర్ణం మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఎల్. సోమశేఖర్ రెడ్డికి చెందిన భూమి, **దక్షిణం:** పి. శ్రీధర్‌కు చెందిన సర్వే నం.300లోని భూమి, **తూర్పు:** పి. శ్రీధర్‌కు చెందిన సర్వే నం.300లోని భూమి, **పశ్చిమం:** ఎల్. సోమశేఖర్ రెడ్డికి చెందిన భూమి.

2వ బిట్టు: చిత్తూరు, సీకేపల్లి రోడ్డు, నం.76 కట్టమంచి గ్రామంలోని సర్వే నం.301లోని ఎ.0-01 69/100 సెంట్లు (లేదా) 0.0180 హెక్టార్ల విస్తీర్ణం గల భూమి మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఎల్. సోమశేఖర్ రెడ్డికి చెందిన భూమి, **దక్షిణం:** పి. శ్రీధర్‌కు చెందిన సర్వే నం.300లోని భూమి, **తూర్పు:** ఎల్. సోమశేఖర్ రెడ్డికి చెందిన భూమి, **పశ్చిమం:** ఎల్. సోమశేఖర్ రెడ్డికి చెందిన భూమి.

1 మరియు 2 రెండింటి బిట్టుల మొత్తం విస్తీర్ణం ఎ.0-14 64/100 సెంట్లు (లేదా) 0.446 హెక్టార్లు. షెడ్యూలు ఎ మరియు బి రెండింటి మొత్తం విస్తీర్ణం ఎ.2.72 సెంట్లు.

ఆస్తి నం.2:- పైన తెలిపిన ఫ్యాక్టరీ ఆవరణలో ఉన్న ఫ్లోర్‌మిల్‌కు సంబంధించిన ప్లాంట్ మరియు మెషినరీ యావత్తు.

రిజర్వు ధర మరియు బయానా మరియు వేలం తేది మరియు సమయం వివరాలు

క్ర. సం.	వేలం వేయబడే ఆస్తి	వేలం తేది మరియు సమయం	దిగువ తెలిపిన రిజర్వు ధర కంటే తక్కువకు ఆస్తి విక్రయించబడదు (రూ.)	బయానా (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)
1	ఆస్తి నం.1	15-04-2023 ఉ.11.00 గం. నుండి సా.04.00 గం. వరకు	10,95,00,000/-	1,10,00,000/-	10,00,000/-
2	ఆస్తి నం.2		30,00,000/-	3,00,000/-	50,000/-

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది 14-04-2023 సా.05.00 గం. వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: ఏదేని రోజున 14-04-2023 వరకు ఉ.11:00 గం. నుండి సా.4.00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

తనిఖీ మరియు ఏదేని స్పష్టీకరణల కోసం కాబోయే బిడ్డర్లు సంప్రదించగలరు: అథరైజ్డ్ ఆఫీసర్ కమ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ బి. కృష్ణమోహన్, **మొబైల్ నం.8919574216** లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ సాంగహ ఏజెన్సీస్ సెల్ నం.**9849189726**

గమనిక: ఇ-వేలం తేదీలోగా పూర్తి బకాయిలు చెల్లించనట్లయితే పైన పేర్కొన్న తేదీన ఆస్తి ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది. అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) "https://www.sbi.co.in" (b) https://ibapi.in లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి.

తేది: 08-03-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి & AGM
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
SKIT బ్రాంచ్-10619, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా

స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ధరావతు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 11-04-2023, మధ్యాహ్నం.01-00 వరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54/2002) క్రింద అధీకృత అధికారిచే చేపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన బ్యాంక్ తనఖాలో గల చర స్థిర ఆస్తులు, దిగువ నిర్దేశించబడిన నియమ నిబంధనలకు లోబడిన "ఎక్కడ ఉన్నది అక్కడ అలానే" "ఏది ఉంటే అది అలానే" ప్రాతిపదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా విక్రయించబడతాయి.

ఋణగ్రహీతలు : శ్రీమతి ఎ.పద్మావతమ్మ, భర్త : ఎ.దొరస్వామి నాయుడు మరియు శ్రీ ఎ.హరికృష్ణ, తండ్రి : ఎ.దొరస్వామి నాయుడు, డి.నెం.1-35, వేలంపాడు (గ్రామం & పోస్టు), శ్రీకాళహస్తి (మండలం), చిత్తూరు జిల్లా-517620.

బకాయి మొత్తం : తేది.19-03-2022 నాటికి రూ.8,70,271.66 పై. (అక్షరాలా ఎనిమిది లక్షల డెబ్బై వేల రెండు వందల డెబ్బై ఒక్క రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే) మరియు తేది.20-03-2022 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్ వగైరాలు.

ఖాతా నెం.38812539244 (ABAL)

స్థిరాస్తి వివరములు :

చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి శ్రీకాళహస్తి సబ్ జిల్లా, శ్రీకాళహస్తి మండలం, వేలంపాడు గ్రామ ఖాతాలో, సర్వే నెం.160, వేలంపాడు గ్రామ కంఠం, డోర్ నెం.1-35, అసెస్‌మెంట్ నెం.30 తో గల ఇల్లు మరియు స్థలం.

హద్దులు : తూర్పు : కె.చిరంజీవులు నాయుడు గారి ఇల్లు **దక్షిణం :** నా స్థలం (ఎ.పద్మావతమ్మ గారి స్థలం), **పడమర :** పి.పెంచలు రెడ్డి గారి ఇల్లు, **ఉత్తరం :** రోడ్డు.

కొలతలు: తూర్పు వైపు : 32'5" అ॥ లేదా 9.88 మీ॥, **పడమర వైపు :** 32'5" అ॥ లేదా 9.88 మీ॥. **ఉత్తరం వైపు :** 40'7" అ॥ లేదా 12.36 మీ॥, **దక్షిణం వైపు :** 40'7" అ॥ లేదా 12.36 మీ॥.

మొత్తం : 1315 ½ చ॥అ॥లు లేదా 146.16 చ॥గ॥ లేదా 122.19 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందుగల నిర్మించిన 1315 ½ చ॥అ॥లు విస్తీర్ణం గల ఆర్.సి.సి. స్లాబ్ భవనం, దానియందు గుమ్మాలు మరియు కిటికీ ఫ్రేములు, విద్యుత్ కనెక్షన్ తో సహా.

దస్తావేజు నెం.2031/2019, తేది.28.06.2019 ప్రకారం ఈ ఆస్తి శ్రీ ఎ.హరికృష్ణ, తండ్రి: ఎ.దొరస్వామి నాయుడు గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.18,90,000/- ధరావత్తు : రూ.1,89,000/-
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-
ఇ-వేలం తేది సమయం : 12-04-2023 మ॥ 3.00 గం.ల నుండి సా॥ 04.00 గం. వరకు

ఇ.ఎం.డి (ధరావత్తు) సొమ్మును పేఆర్డర్ / డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణా బ్రాంచ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SKIT బ్రాంచ్-10619, శ్రీకాళహస్తి వారికి జమచేయవలెను.

సఫలీకృత బిడ్డరు చెల్లించిన ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్మును అమ్మకంలో భాగంగా జమచేసుకోబడును మరియు సఫలీకృతులు కానీ బిడ్డర్ల ధరావత్తు సొమ్మును తిరిగి ఇవ్వబడును. ధరావత్తు సొమ్ముపై ఎట్టి వడ్డీ ఇవ్వబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరు ద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి / మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము / హక్కు ఉండబోదు.

హెచ్చు ఆఫర్‌ను అంగీకరించుటకు బ్యాంక్ వారు కట్టుబడి ఉండరు. మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దు చేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలిగి ఉన్నారు.

బిడ్డర్లు తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com నందు లభించు ఇ-వేలం యొక్క పూర్తి నియమ నిబంధనలను పరిశీలించవలెను. శ్రీ ధరణికృష్ణ మొబైల్ నెం.9948182222, హెల్ప్‌లైన్ నెం.+91-120-4888888, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి : Support@bankauction.com లో సంప్రదించగలరు. మరిన్ని వివరాల కొరకు **అధీకృత అధికారి పేరు : శ్రీ ఎస్ శ్రీరామారావు, మొబైల్ నెం.99085 23550** మరియు రిజల్యూషన్ ఏజెంట్ మొబైల్ : 80080 72081 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ఆసక్తిగల కొనుగోలుదారు ఏదైనా బ్యాంకు పనిదినములలో సంబంధిత అధికారి గారి ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.

ప్రదేశం : శ్రీకాళహస్తి, **తేది : 10.03.2023** సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

రెండు ఆటోలు ఢీ : నలుగురికి గాయాలు

చంద్రగిరి: ఎదురెదురుగా రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో నలుగురు గాయపడిన ఘటన మండల పరిధిలోని దోర్నంబాల పంచాయతీ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. చంద్రగిరి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీకి చెందిన గ్యాస్ ఆటో సిలిండర్లను లోడ్డు చేసుకుని గంగుడుపల్లికి మల్లయ్యపల్లి మీదుగా వెళ్తోంది. ఈ క్రమంలో గంగుడుపల్లి నుంచి ప్రయాణికులతో వస్తున్న మరో ఆటోను దోసిళ్లవంక వద్ద గ్యాస్ సిలిండర్ల ఆటో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు గాయాలపాలయ్యారు. గ్యాస్ లోడ్డు ఆటో డ్రైవరు మద్యం సేవించి ఉండడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

SALC వారి హెచ్చరిక

తిరుపతి జిల్లా కలెక్టర్ వారి బంగ్లా ప్రక్కన (క్రిస్టియన్ హాస్టల్), SALC చర్చి వారి స్థలం, M.R. పల్లి తిరుపతి

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా మా కక్షిదారుల సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చి, SALC సెంట్రల్ చర్చ్ ఆఫీసు, ఈస్ట్ మిషన్ కాంపౌండ్, తిరుపతి వారి తరఫున కోశాధికారి శ్రీ బి. అరుణోదయ కుమార్ గారు. OS No.52/2012, 4వ అధనపు జిల్లా జడ్జి కోర్టు తిరుపతి నందు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై క్రింద కనిన వారిపై దావాలో మనువు **పడియాల శ్రీహరి, కె. సత్యనారాయణ, పి. కిషోర్ కుమార్ రెడ్డి.** వగైరాలపై వేయడమైనది. సదరు దావా లో **IA No 37/2022 & IA No 241/2018 పెండింగ్ లో 17/03/2023వ తేదీన వాయిదా ఉన్నది.**

మా కక్షిదారులు SALC వారు OP No. 104/2016 నందు **పడియాల శ్రీహరి** వగైరాలపై దావాను సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి వేసి పెండింగులో ఉన్నది. సదరు దావా **13/03/2023 తేదీన ప్రతివాదుల విచారణకై వాయిదా ఉన్నది.**

WRIT అప్పీల్ 107/2019 & WRIT అప్పీల్ 108/2019 గౌ॥ హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతిలో క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై, క్రింద కనిన వారిపై దావాలో మనువు వేయడమైనది. **ప్రతివాదులు కె. గిరిజ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, అధికారులపై** అందు IA నెం. 4/2019 పిటీషన్లోని ఉత్తర్వులు ఏమనగా SALC ఆస్తుల విక్రయాలును CRP 1147/2012 గౌ॥ హైకోర్టు నందు ఇంజంక్షన్ ఉత్తర్వులు ఉన్నందున ఈ క్రింది షెడ్యూలు ఆస్తులు కూడా సివిల్ దావాలో ఉన్నందున మొదటి ప్రతివాది డాక్యుమెంట్ నెం. 1750/19 మరియు డాక్యుమెంట్ నెం. 1171/19 మేరకు కనబరచిన క్రింది షెడ్యూలు ఆస్తులపై **ఎటువంటి లావాదేవీలు మరియు విక్రయాలు జరపకూడదని ఉత్తర్వులు జారీచేయడమైనది. సదరు రెండు అప్పీల్లు ఇప్పటికీ పెండింగులో వున్నది.**

పై కనిన దావాలను మరియు గౌ॥ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులను కప్పిపుచ్చి పై కనిన ప్రతివాదులు మరియు కొంత మందితో కలసి సదరు షెడ్యూలు ఆస్తులపై తప్పుడు విషయాలతో అభిప్రాయం (Legal Opinion) సేకరించి సదరు Opinions మేరకు ప్రజల వద్దకు వారు, వారికి సంబంధించిన కొంత మంది సహచరులతో (ఏజెంట్స్) మోసపూరితమైన నామకార్థ పత్రములు మరియు ఇతరత్ర పత్రములను సృష్టించి అమాయక ప్రజలను మోసగించి వారి వద్ద నుండి క్రైస్తవ భూములను అమ్ముతామని డబ్బులు తీసుకొనుటకు ప్రయత్నం చేయుచున్నారని, అట్టి వారిని నమ్మరాదని మా కక్షిదారులు SALC చర్చ్ ఈస్ట్ మిషన్ కాంపౌండ్ తిరుపతి వారికి సంబంధించిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై అట్టి తప్పుడు లావాదేవీలు సృష్టించిన చెల్లనేరవని సదరు మా సంస్థ జాగాలో అక్రమంగా, రాజకీయ, అధికారుల అండదండలతో దౌర్జన్యంగా అక్రమ కట్టడాలు నిర్మించుట **అట్టి లావాదేవీలపై మరియు అక్రమార్కులపై మా కక్షిదారులు SALC సంస్థ వారు చట్టపరంగా తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తీవ్రంగా హెచ్చరించడమైనది.**

షెడ్యూలు:- తిరుపతి జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్-డి., తిరుపతి అర్బన్ మండలం, ముత్యాలరెడ్డిపల్లి అమరావతి నగర్ చేరిన క్రిస్టియన్ హాస్టల్ నెం. 29రు తిరుపతి గ్రామ లెక్క దాఖలా, సర్వేనెం. 304 రుగా యుండి సబ్ డివిజన్ కాబడిన పిదప సర్వేనెం. 304/1రులో జాగాకు హద్దులు కొలతల వివరములు : **తూర్పు :** గిరిధర్ బాబు గారి డోర్ నెం. 9-66/1రు గల ఇల్లు. **పడమర:** యం.ఆర్. పల్లి రోడ్డు, **ఉత్తరం:** కలెక్టరు వారి బంగ్లా **దక్షిణం :** కెరియర్ లాంచర్ బిల్డింగ్. ఈ నాలుగు హద్దుల మధ్యన గల మార్పు చ.అ. 41730.93లు లేక చ.గ. 4636,77లు గల జాగాపూర మా సంస్థ SALC, ఈస్ట్ మిషన్ కాంపౌండ్ వారికి సంబంధించినది.

బి. అరుణోదయ కుమార్, కోశాధికారి సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చి, సెంట్రల్ చర్చి ఆఫీస్ ఈస్ట్ మిషన్ కాంపౌండ్, తిరుపతి	**మట్టా పురుషోత్తం రెడ్డి** న్యాయవాది తిరుపతి

కల్వర్టును ఢీకొన్న కారు

- 10 మందికి పైగా గాయాలు
- డ్రైవర్ నిద్రమత్తే కారణం



కల్వర్టును ఢీకొని బోల్తా పడిన కారు



క్షతగాత్రులను తరలిస్తున్న 108 సిబ్బంది

చంద్రగిరి: మండలంలోని పూతలపట్టు-నాయుడు పేట జాతీయ రహదారి ముంగిళిపట్టు వద్ద శనివారం కారు కల్వర్టును ఢీకొంది. దీంతో 10 మందికి పైగా గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు.. గుంటూరు జిల్లా పెద్దనందిపాడు మండలం రావిపాడు గ్రామానికి చెందిన నాగమల్లేశ్వరరావు తన మనుమలు, మనుమరాళ్లకు తలనీలాలు సమర్పించేందుకు సుమారు 18 మంది కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో కారులో తిరుమలకు పయనమయ్యారు. శనివారం ఉదయం కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి తిరుమలకు బయలుదేరారు. ముంగిళిపట్టు వద్ద డ్రైవరు నిద్రమత్తులోకి జారుకోవడంతో వాహనం డివైడర్‌ను ఢీకొంది. కారులో ఉన్న వారు కేకలు వేయడంతో డ్రైవరు వాహనాన్ని ఎడమ చేతివైపు తిప్పేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వాహనం అదుపు తప్పి కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగమల్లేశ్వరరావు, రాజేశ్వరి, రమణ, ఉదయశ్రీ, మణికాంత్, గౌరీశంకర్, విజయ, సాయి చందన, జలందర్, విద్యసాయిక, రేహాన్షిక, డ్రైవరు వెంకటేష్ గాయపడ్డారు. వారిలో కొంతమందిని 108లో తిరుపతి రుయాకు, మరికొంత మందిని చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. వంశీ, హనుమంతరావు, శిరీష, సద్గుణ, చిన్నారి హిమ కోటేశ్వరరావు, ప్రసాద్, ఫణి క్షేమంగా బయటపడ్డారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్